ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 14.07.2026 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలోని రహదారులు, విమానాశ్రయాల గురించి చర్చించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో కేంద్ర మంత్రులతో సమావేశమయ్యారు.

2. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు సింగరేణి అభివృద్ధిని నిర్లక్ష్యం చేశాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు.

3. ఏఐ సాంకేతికతను అలవరుచుకుని నైపుణ్యాలను పెంపొందించుకోవాలని యువతకు కేంద్ర మంత్రి మన్సుఖ్ మాండవీయ పిలుపునిచ్చారు.

4. ఎల్ నినో వర్షాభావ పరిస్థితుల అనుగుణంగా పంటల ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు.

**CM-DELHI:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తో సమావేశమయ్యారు. రీజినల్ రింగ్ రోడ్ ఉత్తర భాగానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలపాలని, దక్షిణ భాగానికి వెంటనే అనుమతులు మంజూరు చేయాలని కోరారు. అనంతరం కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుని కలిసి వరంగల్, ఆదిలాబాద్

విమానాశ్రాయాల ఏర్పాటుపై చర్చించారు. ఈ సమావేశం అనంతరం రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ... వరంగల్ విమానాశ్రయా నిర్మాణ పనులు ఇంకొక 3 వారాల్లో ప్రారంభమవుతాయని, 2028 జూన్ నాటికి దీన్ని పూర్తి చేయడమే తమ లక్ష్యమని ప్రకటించారు. అలాగే రక్షణ శాఖ భూసేకరణ సమస్యలు పరిష్కారం కాగానే ఆదిలాబాద్ విమానాశ్రయం ప్రాజెక్టు పనులు వేగవంతం అవుతాయని, ఇది రాష్ట్ర రవాణ అనుసంధానతను మరింత పెంపొందిస్తుందని పేర్కొన్నారు.

**DESK**

**KISHAN:**

135 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ను కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు దెబ్బతీశాయని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. గోదావరిఖని లో జరిగిన బీజేపీ భరోసా యాత్రలో భాగంగా ఆయన మాట్లాడుతూ... సింగరేణిలో కార్మికుల సంఖ్య గతంలో 1.2 లక్షలు ఉండగా, ప్రస్తుతం 35 వేలకు తగ్గిపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం రాజకీయ ప్రయోజనాలకే ప్రధాన్యత ఇచ్చిందని విమర్శించిన ఆయన ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తమ అంతర్గత కలహాల వల్ల కార్మికుల సమస్యలను పూర్తిగా విస్మరించిందని అన్నారు. సింగరేణి ఆర్థిక సంక్షోభాన్ని పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలు వెంటనే విడుదల చేయాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఇటీవల కోల్ బ్లాక్-2 సింగరేణికి కేటాయించడాన్ని ప్రస్తావిస్తూ... ఈ సంస్థ అభివృద్ధి పట్ల మోదీ ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను తెలియజేశారు.

**KISHAN-MNCL:**

అనంతరం, మంచిర్యాల జిల్లా, శ్రీరాంపూర్ సింగరేణి ఏరియాలో నిర్వహించిన సింగరేణి భరోసా యాత్రలో కిషన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ... 12 సంవత్సరాల బీజేపీ పాలనలో ఒక్క అవినీతి కూడా జరగలేదని, మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు కోల్ ఇండియాలో 2 లక్షల 60 వేల కోట్ల కుంభకోణం జరిగిందన్నారు. సింగరేణిలో కొత్త గనుల కోసం ప్రయత్నాలు

చేస్తున్నామని, మణుగూరు గని 3 డీప్ సైడ్ ఎక్స్టెన్షన్ విషయంలో కార్మికులు త్వరలో శుభవార్త వింటారని మంత్రి పేర్కొన్నారు.

PTC, MNCL

**BRICS HYD:**

స్కిల్ ఇండియా మిషన్ కింద యువత తమ నైపుణ్యాలన్ని నిరంతరం పెంపొందించుకోవడం ద్వారా ఉద్యోగాలు కోల్పోతామన్న భయాన్ని అధిగమించాలని కేంద్ర కార్మికశాఖ మంత్రి మన్ సుఖ్ మాండవీయ పిలుపునిచ్చారు. హైదరాబాద్ లో జరిగిన బ్రిక్స్ ట్రేడ్ యూనియన్ ఫోరమ్ సమ్మిట్ లో ఆయన మాట్లాడుతూ... కృత్రిమ మేధస్సు, రోబోటిక్స్ వంటి సాంకేతికతలు భారతదేశాన్ని ప్రగతి పథంలో ఎలా నడిపిస్తున్నాయో వివరించారు. దేశ పురోగతిలో కార్మికుల పాత్రను గురించి తెలియజేస్తూ... పరిశ్రమలు కార్మిక సంఘాల మధ్య బలమైన భాగస్వామ్యంతో పాటు బ్రిక్స్ దేశాల మధ్య పరస్పరం సహకారం అవసరమని పేర్కొన్నారు. సామాజిక భద్రత ప్రయోజనాలను అందించడంలో ఈ-శ్రమ్ పోర్టల్ సాధించిన విజయాన్ని మంత్రి గుర్తు చేశారు. అదే విధంగా భారతీయ కార్మికులకు ప్రపంచ వ్యాప్తంగా ఉపాధి అకాశాలను కల్పించేందుకు వీలుగా ప్రభుత్వం అంతర్జాతీయ వలస ఒప్పందాలపై ప్రత్యేకర దృష్టి సారించిందని తెలిపారు.

**MSV/PTC, HYD**

**VIVEK:**

హైదరాబాద్‌లో జరుగుతున్న బ్రిక్స్ ట్రేడ్ యూనియన్ ఫోరమ్ సదస్సు- 2026లో కార్మిక శాఖ మంత్రి డాక్టర్ జి. వివేక్ వెంకటస్వామి ప్రసంగించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , ఆటోమేషన్ సవాళ్ల నేపథ్యంలో కార్మిక హక్కులు , సామాజిక భద్రత , నైపుణ్యాభివృద్ధిపై అంతర్జాతీయ సహకారం అవసరమని ఆయన స్పష్టం చేశారు. 14 దేశాల ప్రతినిధులు హాజరైన ఈ మూడు రోజుల సదస్సు భవిష్యత్తు ఉపాధి రంగంపై దృష్టి సారించింది. అడ్వాన్స్ డ్ టెక్నాలజీ సెంటర్ల

ద్వారా కార్మికులకు నైపుణ్య శిక్షణ ఇవ్వడం , అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాలను కల్పించడంలో తెలంగాణ కృషి చేస్తోందని వివేక్ పేర్కొన్నారు.

MSV/PTC/HYD

**SANJAY JAJU:**

ఆగస్టు 4, 5 తేదీల్లో హైదరాబాద్‌లో జరగనున్న రెండవ 'బ్రిక్స్ అవినీతి నిరోధక వర్కింగ్ గ్రూప్' సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. సుమారు 80 మంది అంతర్జాతీయ, దేశీయ ప్రతినిధులు పాల్గొనే ఈ సదస్సు కోసం భద్రత , రవాణా, వైద్య సేవల ఏర్పాట్ల విషయంలో అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని ఆయన ఆదేశించారు.

**DESK**

## ముఖ్య గమనిక

శ్రోతలకు ఒక ముఖ్య గమనిక. రేపు ఉదయం 10:03 నుండి 11:00 గంటల వరకు తెలంగాణలో ప్రత్యేక ఓటరు సవరణ ప్రక్రియ (ఎస్ఐఆర్) గురించి ప్రత్యక్ష ఫోన్ ఇన్ కార్యక్రమం నిర్వహిస్తోంది, ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం. ఈ కార్యక్రంలో తెలంగాణ ప్రధాన ఎన్నికల ఆధికారి C.సుదర్శన్ రెడ్డి పాల్గొని శ్రోతల సందేహాలకు సమాధానాలిస్తారు. మీరు ఫోన్ చేయవలసిన మా ఫోన్ నెంబర్లు

1) 040 - 23240852

2) 040 - 23240853

3) 040 – 29550923

Dr. BK

**MANDAVIYA:**

కేంద్ర మంత్రి మన్సుఖ్ మాండవీయ , రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామితో కలిసి సనత్‌నగర్ నుండి వర్చువల్ విధానంలో 668 కోట్ల విలువైన ఏడు ఈఎస్ఐ ఆరోగ్య ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ నిర్ణయం దేశవ్యాప్తంగా సుమారు 53 లక్షల మంది లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరుస్తుంది. ఈ ప్రాజెక్టులు ఈఎస్ఐ మౌలిక వసతులను గణనీయంగా బలోపేతం చేస్తాయని , లక్షలాది కార్మిక కుటుంబాలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని అధికారులు పేర్కొన్నారు.

PTC/HYD

**ADLURI:**

రానున్న గోదావరి పుష్కరాల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతోందని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. జగిత్యాల జిల్లా , ధర్మపురిలోని గోదావరి పుష్కర ఘాట్లను మంత్రి , దేవాదాయశాఖ కమిషనర్ ఎం. హనుమంతరావు, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్‌తో కలిసి ఈరోజు పరిశీలించారు.

**PTC, JGL**

**PONNAM-SIR:**

హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రతినిధి బృందం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డిని కలిసి ప్రత్యేక సంక్షిప్త సవరణ గడువును పొడిగించాలని డిమాండ్ చేసింది. హైదరాబాద్ లో ఓటర్ల సవరణ ప్రక్రియ నెమ్మదిగా జరుగుతోందని, కేవలం 21 శాతం మాత్రమే పూర్తైందని ప్రభాకర్ తెలిపారు. క్షేత్రస్థాయి పరిశీలనను వేగవంతం చేసేందుకు విద్యార్థులు, జీహెచ్ఎంసీ సిబ్బంది సేవలను

ఉపయోగించుకోవాలని, ఓటరు జాబితాలో ప్రతి ఒక్కరు పేరు నమోదయ్యేలా చూడాలని ఆయన కోరారు.

**పిటిసి, హైదరాబాద్**

**SIR:**

ఆంధ్రప్రదేశ్ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ గడువును కేంద్ర ఎన్నికల సంఘం మరో పది రోజులు పొడిగించింది. డిజిటలైజేషన్ పనుల పెండింగ్ కారణంగా గడవు పొడిగించాలని రాష్ట్ర ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ కోరడంతో ఇంటింటి సర్వే ప్రక్రియ జులై 24 వరకు కొనసాగనుంది. ముసాయిదా జాబితాను జులై 31న విడుదల చేయనుండగా, తుది జాబితా అక్టోబర్ 3న ప్రచురితమవుతుంది.

**DESK**

**RYTHU NESTAM:**

రాష్ట్రంలో 30-35 శాతం వర్షపాత లోటుకు కారణమైన ఎల్ నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు పంటల ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని 'రైతు నేస్తం ' కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. కృష్ణా , గోదావరి బేసిన్లలో నీటి లభ్యత తక్కువగా ఉన్నందున అధికారులందరూ సమన్వయంతో రైతులకు మార్గదర్శకత్వం చేయాలని ఆదేశించారు. ఎక్కువ నీరు అవసరమయ్యే వరి , చెరకు పంటల స్థానంలో తక్కువ కాలపరిమితి కలిగిన చిరుధాన్యాలు , పప్పుధాన్యాల వంటి ప్రత్యామ్నాయ ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపాలని IMD, IIMR, భూగర్భ జల వనరుల సంస్థల అధికారులు కోరారు.

DESK

**KARIMNAGAR:**

ఎల్నినో ప్రభావం కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు నీరు లేక పంటలు పండించడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వానాకాలం 2026 లో రైతులు ఆరుతడి పంటలు వేయాలని వ్యవసాయ అధికారులు , ప్రభుత్వాలు సూచిస్తున్నాయి. ఇప్పటికే రాష్ట్ర వ్యవసాయ శాఖ

మంత్రి,  జిల్లా వ్యవసాయ అధికారులతో సమీక్షలు సమావేశాలు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తూ రైతులకు అవగాహనా కల్పించాలని సూచిస్తున్నారు.

PTC, KMN

**BC:**

తెలంగాణ బీసీ స్టడీ సర్కిల్ యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్-2027 ఉచిత కోచింగ్ కోసం జూలై 17 నుండి ఆగస్టు 07 , 2026 వరకు ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక కుటుంబ ఆదాయం లక్షా 50 వేలు, పట్టణ ప్రాంతాల్లో 2 లక్షల లోపు ఉన్న 150 మంది గ్రాడ్యుయేట్లను ఆగస్టు 16న నిర్వహించే స్క్రీనింగ్ టెస్ట్ ద్వారా ఎంపిక చేయనున్నట్లు డైరెక్టర్ డాక్టర్ మామిడి హరికృష్ణ తెలిపారు.

DESK

**JANGOAN:**

ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియను జిల్లాలో వేగవంతం చేసి , అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేందుకు సంబంధిత అధికారులు కృషి చేయాలని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు.  ఈరోజు జిల్లాలోని జఫర్గడ్ మండల కేంద్రంలో బిఎల్వోలు నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

PTC, JGN

**RAJANNA SIRICILLA:**

విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా బోధన ఉండాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ సూచించారు.  రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని వెంకంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఇన్ సర్వీస్ టీచర్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ పరిశీలించారు.

**PTC, RS**

**SANGAREDDY:**

రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులు , శారీరక విద్య ఉపాధ్యాయులు , కోచ్‌లలో ఆధునిక క్రీడా నైపుణ్యాలు పెంపొందించేందుకు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్పోర్ట్స్ నాలెడ్జ్ ఆన్ వీల్స్ శిక్షణ అందోల్ జోగిపేటలోని ఎన్‌టీఆర్ స్టేడియంలో విజయవంతంగా ముగిసాయి.

**PTC, SR**

**MEDAK:**

మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మెదక్ లోని పలు వార్డుల్లో సిసి రోడ్లు , డ్రైనేజీ పనులను ప్రారంభించారు.

**PTC, MDK**



**BRICS-HYD:** Speaking at the BRICS Trade Union Forum Summit in Hyderabad, Union Labour Minister Mansukh Mandaviya highlighted how artificial intelligence and robotics are transforming India. He urged the youth to overcome the fear of job losses by actively upgrading their skills under the Skill India Mission. Emphasizing the invaluable role of workers, the Minister called for stronger collaboration between industries and trade unions, alongside mutual cooperation among BRICS nations. He also noted the success of the e-Shram portal in delivering social security benefits and stated that the government is focusing on international Migration and Mobility Agreements to create global employment opportunities for Indian workers. MSV/PTC/HYD 10

**KISHAN:** Union Coal Minister G. Kishan Reddy accused both the Congress and BRS governments of crippling the 135-year-old Singareni Collieries Company Limited (SCCL). Speaking at the BJP Bharosa Yatra in Godavarikhani, he noted that the workforce has drastically shrunk from 1.2 lakh to around 35,000. He criticized the previous BRS government for prioritizing political gains and blamed the current Congress government for ignoring workers' issues due to internal conflicts. Demanding the immediate release of state dues to resolve SCCL's financial crisis, Reddy highlighted the Modi government's commitment to the company, showcasing the recent allocation of the Tadicherla Coal Block-2 to Singareni. He also emphasized the need for better healthcare and quality education for the workers' families. DESK 11

**CM-DELHI:** During his Delhi visit, Telangana Chief Minister Revanth Reddy met Union Minister Nitin Gadkari, urging cabinet approval for the Regional Ring

Road (RRR) northern section and immediate clearance for the southern section. He also met Aviation Minister Ram Mohan Naidu to discuss the Warangal and Adilabad airports. Following the meeting, Naidu announced that Warangal airport construction would begin within three weeks, targeting completion by June 2028. He added that the Adilabad airport project would advance as soon as defense land acquisition issues are resolved to boost the state's connectivity. Desk 8



**SIR:** The Election Commission of India has extended the deadline for the Special Summary Revision of voter lists in Andhra Pradesh by 10 days. The door-to-door survey will now continue until July 24, following a request from Chief Electoral Officer Vivek Yadav due to pending digitization work. The draft list will be released on July 31, and the final list will be published on October 3. Desk 5

**PONNAM-SIR:** A Congress delegation led by Hyderabad In-charge Minister Ponnam Prabhakar met Chief Electoral Officer Sudarshan Reddy, demanding an extension for the Special Summary Revision (SSR) deadline. Prabhakar highlighted that voter revision has been sluggish, with only 21% completed in Hyderabad. He urged utilizing students and GHMC staff to accelerate field verification and ensure no eligible voter is omitted. PTC/HYD 6

**SANJAY JAJU:** Telangana Chief Secretary Sanjay Jaju chaired a high-level review meeting at the Secretariat to ensure the successful execution of the 2nd BRICS Anti-Corruption Working Group meeting in Hyderabad on August 4 and 5. With around 80 international and domestic delegates participating, Jaju directed all departments to coordinate seamlessly on security, transport, medical services, and logistics. Desk 5

**FIFA:** In Fifa Worldcup, France will take on Spain in the first semifinal at Dallas Stadium in Texas US tonight. The match is scheduled to begin at 12:30 AM Indian Standard Time. France will to look book their place in third consecutive FIFA World Cup final. Meanwhile, Spain will aim to advance into their first World Cup, final since lifting the trophy in 2010. France reached the semi-finals after defeating Morocco 2-0 in the quarter-finals, while Spain advanced with a hard-fought 2-1 victory over Belgium. NSD 7

**MEDAK:** Medak MLA Mynampally Rohit Rao inaugurated CC road and drainage works across several wards, reaffirming the government's commitment to equal development and robust infrastructure. Aiming to transform Medak into a model town with improved civic amenities, he assured that comprehensive measures are

being taken to address roads, drainage, drinking water, electricity, and sanitation needs effectively. PTC/MDK 5



**RAJANNA SIRCILLA:** Rajanna Sircilla District Collector Garima Agrawal inspected the In-Service Teacher Training program at Venkampeta High School, emphasizing the need for easily understandable teaching. Attending a Hindi training session, she urged teachers to use colorful teaching materials and activity-based learning to engage students, improve basic skills in subjects like English and Math, and ensure regular school attendance. PTC/RS 6

**SANAGREDDY:** The Sports Knowledge on Wheels training program, organized by the Telangana government to enhance modern sports skills among athletes, physical education teachers, and coaches, successfully concluded at NTR Stadium in Jogipet. Experts provided comprehensive training on fitness, injury prevention, and skill development to around 170 physical directors and coaches from Sangareddy district. PTC/SR 5

**SAREE:** Kalaratna Nalla Vijay Kumar, a traditional weaver from Sircilla, presented a unique 5.5-meter Ikkat silk saree that fits inside a matchbox to the temple deity. Weighing 200 grams, the saree was received by Temple Trust Board Chairman Pothugunta Ramesh Naidu, who lauded the craftsmanship as a testament to India's rich heritage and urged everyone to support weavers. Desk 5

**ADLURI:** Welfare Minister Adluri Laxman Kumar, alongside Endowments Commissioner M. Hanumantha Rao and Jagtial Collector B. Satyaprasad, inspected the Godavari Pushkaram ghats in Dharmapuri. The Minister announced a comprehensive plan from Basara to Bhadrachalam to upgrade infrastructure like roads, bathing ghats, and sanitation. He stated that ₹117 crore has been allocated in the first phase to develop Dharmapuri and Kotilingala, with an additional ₹50 crore requested. Earlier, the officials offered prayers at the local temple. (SB)PTC/ JGL7

**SUSPENDED:** Nizamabad District Collector Ila Tripathi suspended Mendora Revenue Inspector Sadanand for illegally diverting sand meant for Indiramma housing beneficiaries. Following a probe where beneficiaries confirmed receiving no sand, the Collector issued suspension orders. The Mining AD was ordered to conduct a full inquiry, and the Collector warned of strict action against anyone bypassing the official booking app. PTC/NZB 6

**JANGAON:** Jangaon District Collector Sandeep Kumar Jha inspected the ongoing door-to-door voter registration survey in Zaffergadh. He instructed Booth Level Officers to expedite the verification process, ensure complete mapping of eligible family members, and gently remove deceased or relocated voters. He emphasized the need for polite coordination, particularly when assisting women, elderly, and physically challenged citizens. PTC/JGN 5

**BC:** The Telangana BC Study Circle is inviting online applications from July 17 to August 07, 2026, for free UPSC Civil Services 2027 coaching. Director Dr. Mamidi Harikrishna announced that 150 graduates with annual family incomes below ₹1.50 lakh (rural) or ₹2 lakh (urban) will be selected via a screening test on August 16. Selected candidates will receive a ₹5,000 monthly stipend and a ₹5,000 book allowance. Classes commence in Hyderabad on August 24. Desk 6

**KARIMNAGAR:** Karimnagar District Agriculture Officer Bhagyalakshmi informed All India Radio that special awareness campaigns on alternative crop cultivation will run from tomorrow until the month-end. Due to the El Nino effect causing severe water scarcity across the state, the government and agricultural officials are advising farmers to cultivate dry-land crops for the 2026 monsoon season. The state agriculture minister has already directed officials through video conferences to educate farmers on managing these deficit rainfall conditions. PTC/KMN 7

**RYTHU NESTHAM:** During the 'Rythu Nestham' program, Agriculture Minister Tummala Nageswara Rao advised farmers to plan crops considering El Nino, which has caused a 30-35% rainfall deficit. With lower water availability in the Krishna and Godavari basins, he instructed departments to coordinate and guide farmers. Officials from IMD, IIMR, and groundwater resources urged shifting from water-intensive paddy and sugarcane to short-duration, dry-land alternative crops like millets and pulses. Agricultural scientists and top administrators also participated to provide strategic guidance. Desk 8



**VIVEK:** During the BRICS Trade Union Forum Summit-2026 in Hyderabad, Telangana Minister Dr. G. Vivek Venkataswamy highlighted the need for global cooperation on labor rights, social security, and skill development amid AI and automation challenges. Attended by delegates from 14 countries, the three-day summit focuses on the future of work. Dr. Vivek emphasized Telangana's active

efforts in labor skilling through Advanced Technology Centres and facilitating international job placements. MSV/PTC/HYD 7

**MANDAVIYA:** Union Minister Mansukh Mandaviya, alongside Minister Vivek Venkataswamy, virtually inaugurated seven ESI health projects worth ₹668 crore from Sanathnagar, benefiting around 53 lakh beneficiaries nationwide. As part of this initiative, a state-of-the-art OPD block built at a cost of ₹211.13 crore was launched at the Sanathnagar ESI Hospital to provide corporate-level medical services. This new block features 180 general beds, 25 ICU beds, 20 NICU beds, radiology departments, a medical rehabilitation center, and yoga facilities. Officials stated that these projects will significantly strengthen ESI infrastructure, giving millions of working-class families access to quality healthcare. PTC/HYD9

**HEADLINES**

1. Chief Minister Revanth Reddy Meets Union Ministers in Delhi Over Roads and Airports
2. Congress, BRS Neglected Singareni Development, Alleges Union Minister Kishan Reddy
3. Embrace AI and Upgrade Skills, Union Minister Mandaviya Tells Youth
4. Minister Tummala Nageshwar Rao Advises Crop Planning Amid 30-35% El Niño Rainfall Deficit

**ORDER**

CM DELHI – KISHAN – BRICS HYD – VIVEK - SANJAY JAJU – MANDAVIYA – **BREAK**

ADLURI – PONNAM SIR – SIR –RYTHU NESHTHAM – KARIMNAGAR -BC – JANGAON – RAJANNA SIRCILLA – SANGAREDDY – SAREE – MEDAK – FIFA – OTHER ITEMS IF ANY…